ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల
జిల్లా వార్తలు

5★★

ఆదివారం 10 ఆగస్టు 2025

ఊపందుకున్న సాగు



● 2.43 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

● మొక్కజొన్న 30,935 ఎకరాల్లో సాగు

జగిత్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం సాగు జోరందుకుంది. ముందస్తు వర్షాలు కురిసి ఊరించడం, తర్వాత ముఖం చాటేయడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. అనంతరం కొన్ని రోజులుగా మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. భూగర్భ జలాలు కొద్దికొద్దిగా పెరగడం, చిన్న నీటి వనరుల్లోకి నీరు రావడం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి కాకతీయ కాలువ, వరద కాలువలకు నీరు విడుదల చేయడం వెరసి జిల్లాలో పంటల సాగు ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రస్తుత సీజన్‌లో కురిసిన ముందస్తు వర్షాల కారణం గా పలు ప్రాంతాల్లో విత్తనాలు వేసినప్పటికీ రైతులు నష్టాలకు గురయ్యారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అన్నదాతలు వరి నాట్ల ప్రక్రియ దాదాపు పూర్తి చేశారు. లోటు వర్షాల నుంచి ఇప్పు డిప్పుడే కోలుకుంటున్న రైతులు వరి నాట్లను కాపా డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వివిధ పంటల సాగు లక్ష్యం ఇప్పటికే 75శాతం దాటింది.

జిల్లాలో సాగు ఇలా..

జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా వరి సాగు చేప డుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో వరుణుడి కరుణ కొంతనైనా లభించ డంతో సాగు పనులు ముమ్మరం చేశారు. జిల్లాలో వానాకాలం 4,15,169 ఎకరాల్లో పంటలు పండించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఇప్పటి వరకు 3,22,842 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. వరి సాధారణ సాగు విస్తీర్ణం 3,10,242 ఎకరాలు కాగా ఇప్పటికే 2,43,432 ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో పత్తి 15,436 ఎకరాలు, మొక్క జొన్న 30,935 ఎకరాల్లో సాగు అవుతోంది. సోయాబిన్ 777 ఎకరాలు, కందులు 242 ఎకరాలు, పెసర 240 ఎకరాలు, చెరుకు 745 ఎకరాలు, అనుములు 208 ఎకరాలు, మిరప 365 ఎకరాలు, వెజిటేబుల్స్ 277 ఎకరాలు, పసుపు 10,126 ఎకరాలు, ఇతర పంటలు 20,09 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

అందుబాటులో ఎరువులు



భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి

జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వివిధ పంటలు సాగు పనులు ఊపందుకున్నాయి. జిల్లాలో వానాకాలం సాగులో అగ్రస్థానంగా వరి నిలుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి సాగు చేస్తున్న జాబితాలో జగిత్యాల జిల్లా నిలుస్తోంది. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం సైతం సాగు పెరగడానికి కారణంగా నిలుస్తోంది.

వైభవంగా రాఖీ పౌర్ణమి



మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు రాఖీ కడుతున్న సోదరి కవిత

ధర్మపురి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు తన స్వంత చెల్లెళ్లు కవిత, అనిత శనివారం రాఖీ కట్టారు. స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేములు నాగలక్ష్మి, సంగనభట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగె అరుణ, పెగడపల్లి మాజీ జడ్పీటీసీ తాటిపర్తి శోభారాణి, పలువురు మహిళలు మంత్రికి రాఖీలు కట్టారు.

బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

-జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాలరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందాయని జగిత్యాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని బావాజీపల్లె గ్రామంలో నిర్వహించిన హన్‌మాన్ ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వంతు సహకారం అందించి ఆలయ అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు ఆనందరావు, మాజీసర్పంచ్ బుర్ర ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షుడు బందెల శేఖర్, నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాంకిషన్, మహేష్‌గౌడ్, విజయ్, వెంకటేష్, నరేష్, నీలయ్య, ప్రసాద్, లక్ష్మణ్, ప్రశాంత్, చందు, శివ, హన్‌మాన్ భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



చల్‌గల్‌లో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లలో రాష్ట్రంలో ఇళ్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమిపూజలో మాజీమంత్రి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలంలోని బావాజీపల్లె హన్‌మాన్ ఆలయ భూమిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేనివిధంగా గృహనిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల నిర్మాణాలను నిర్మిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ యేటా 4 లక్షల ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం హర్షించదగ్గ విషయమని జీవన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్దకాలం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఒక రకంగా గృహనిర్మాణ శాఖనే రద్దు చేశారన్నారు. కాంగ్రెస్ సన్నబియ్యం పంపిణీ లాంటి సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలశాఖ అధ్యక్షుడు జున్ను రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పల్లె రవి, మాజీ ఎంపీటీసీ మమత శంకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైభవంగా గిరి ప్రదక్షిణ



కిషన్‌రావుపేటలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

వెల్గటూర్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామ శివారులో గల శ్రీ నాగపల్లి లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి శావపై నిలిపి అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. కిషన్ రావుపేట, పరిసర గ్రామాల భక్తులు స్వామి వారి గోవింద నామాలు జపిస్తూ, స్వామి వారిని భక్తితో కొలుస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

● **మల్యాల:** ప్రతి పౌర్ణమి రోజు కొండగట్టు అంజనేయస్వామి గిరుల చుట్టూ నిర్వహిస్తున్న గిరిప్రదిక్ష ణ శనివారం కూడా నిర్వహించారు. హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలోని శివాలయం ప్రధానర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గిరిప్రదిక్షణ నూతన మార్గంలో సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు దిగువ కొండగట్టులో పూజలు నిర్వహించి ప్రదిక్షణ ప్రారంభించారు. గిరి ప్రదిక్షణ ముగిసిన అనంతరం కొండపైన స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

జగిత్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రాథమిక వైద్య సహాయకులుగా గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి లేఖను పంపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద వర్గాల ప్రజలు ఆర్ఎంపీ, పీఎంపీల వైద్య సేవలపై ఆధారపడు తుంటారని వివరించారు. సీజనల్ వ్యాధుల సమయంలో ప్రాథమిక దశలో వీరు అందిస్తున్న సేవలు అభినం దించాల్సిన అవసర ముందన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలుగా వైద్య సేవలు అందిస్తున్న వారిని గుర్తించి విడతల వారిగా జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని కల్పించాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని లేఖలో జీవన్‌రెడ్డి కోరారు.



ధర్మపురి క్షేత్రంలో ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు **7**

విద్యుత్ ప్రమాదాల నియంత్రణే లక్ష్యం **6**

- పకడ్బందీ కార్యాచరణ రూపొందించిన ట్రాన్స్‌కో అధికారులు
- పొలం బాటతో రైతుల సమస్యలు పరిష్కారం

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఆదివాసీలు

రాయికల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శనివారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో యేటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం అధ్యక్షుడు గోపి ప్రసాద్, క్యాషియర్ రాజేందర్, కార్యవర్గ సభ్యులు ఎద్దండి నరేష్, బొమ్మెన ముత్తన్న, ధనుంజయ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాలరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలంలోని పొరండ్ల, పొలాస సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు ఉన్నందున విద్యుత్ సరఫరాను ఆదివారం నిలిపివేస్తామని ఏఈ సుందర్ తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలైన పొరండ్ల, బాలపల్లి, కన్నాపూర్, కండ్లపల్లి, పెరుకపల్లి, హన్మాజీపేట, పొలాస, గుల్లపేట, అనంతారం రొడ్డాం, అగ్రికల్చర్ కాలేజీ, ఎక్స్‌ప్రెస్ ఫీడర్, హైదరపల్లి గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

స్వచ్ఛంద సంస్థ చైర్మన్‌కు అవార్డు

భీమారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జిర్ఫ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్, మాజీ సర్పంచ్ అంగడి ఆనందం టో లాస్ మెక్సికో యూనివర్సిటీ 2025-26 సంవత్సరానికిగాను అవార్డుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 17న మహారాష్ట్ర సోలాపూర్‌లో ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాలుగా తన తండ్రి అంగడి జాన్ స్మారకార్థంగా జిర్ఫ్ స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



మల్యాలలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధర్మపురి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు యశోద అజయ్‌కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి ఆధర్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అనేది కాంగ్రెస్ పార్టీకి గుండె కాయ లాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత ఆరు గ్యారెంటీలు అమలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు రుణ మాఫీ అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు యశోద అజయ్‌కుమార్, మండల అధ్యక్షులు అప్పం తిరుపతి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల గణేష్, సింహ రాజు ప్రసాద్, గౌతం, కాశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

●**మల్యాల:** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మల్యాలలో ఆ పార్టీ నాయకులు సోనియాగుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేసి కేకు కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆనందరెడ్డి, శనిగారపు తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మన్, సంజీవ్, వినయ్, వెంకటేశ్, మల్లేశం, వంశీధర్, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు

●**కథలాపూర్:** మండల కేంద్రంలో శనివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు విపక్ష పార్టీలు సర్కారుపై వేస్తున్న అనవసర నిందలను తిప్పికొట్టడంలో యూత్ కాంగ్రెస్ కీలకంగా ఉంటోందన్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, తలారి మోహన్ ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

●జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం, ముఖ్యమంత్రితో కలిసి పని చేసి, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పని చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని సింగ్రావుపేట గ్రామంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.10 లక్షలతో కిష్టంపేటలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సింగ్రావుపేటకు చెందిన మారంపెల్లి మహేష్, కిష్టంపేటకు చెందిన మహంకాళి రాజం, గంగరాజుకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం కిష్టంపేటలోని శ్రీ శివ భర్త మార్కండేయ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రక్షాబంధన్ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు మహిళలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్, నాయకులు రవీందర్ రావు, రాంచందర్ రావు, జాన గోపి, స్వరూప, జాన సారికగంగాధర్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

జగిత్యాలరూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి) : జగిత్యాల ప్రాంత అభివృద్ధితో పాటు, ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని జగి త్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి అనుబంధ గ్రామమైన బావాజీపల్లె గ్రామంలో నిర్మిస్తున్న హన్‌మాన్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు సదాశివరావు, ప్రకాశ్, శంకర్, శేఖర్, శాంతపురావు, రవీందర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

●జగిత్యాల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా శక్తి పథకంతో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు నందిస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అడువాల జ్యోతి, గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, చుక్క నవీన్, ప్రభాత్ సింగ్ ఠాకూర్, రాజ్ కుమార్, బద్దం జగన్మోహన్ రెడ్డి, డిఈ వరుణ్, ఏఈ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

జగిత్యాల, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో గల శ్రీనివాసాంజనేయ స్వామి ఆలయం, భవానీ శంకర ఆలయంలలో శ్రావణ మూడవ శనివారం పురస్కరించుకొని సత్సంగం నిర్వహించారు. సామూహిక పారాయణం, భజనలు, కీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, జిల్లా ప్రభాకర్, ఆకుబత్తిని గౌరి శ్రీనివాస్, పల్లెర్ల ఉమాపతి, గుడిగందుల వెంకన్న, బాసెట్టి లవకుమార్, మంచాల రాంగోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ

రాయికల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలంలోని ఇటిక్యాల సాయిబాబా ఆలయంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. పండితులు శివ శంకర శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.

వివిధ గ్రామాల నుంచి అనేక మంది భక్తులు దర్శనం చేసుకుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచులు నీరటి శ్రీనివాస్, మరిపెల్లి నారాయణ గౌడ్, కొల్లూరు వేణు, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, చంద్రకంటి రవీందర్, వంగ రాజు, నేరెళ్ల లక్ష్మయ్య, చంద్రకంటి రవీందర్, సోమ నారాయణ రెడ్డి, కటిక రాజేశం, సామల మధు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పండగ పూట విషాదం..

● జగిత్యాల జిల్లాలో అనారోగ్యంతో ఇద్దరు యువకుల మృతి



అనిల్(ఫైల్)

గొల్లపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో శనివారం రాఖీ పండగపూట విషాదం నెలకొంది. గొల్లపల్లి మండలం రాఘవ పట్నం గ్రామానికి చెందిన గరిగంటి అనిల్(24), తిర్మలాపూర్(పీడీ) గ్రామానికి చెందిన అన్వేష్(22) అనే యువకులు అనారోగ్యంతో మృతిచెందారు. రాఘవపట్నం గ్రామానికి చెందిన గరిగంటి అనిల్ హైదరాబాద్‌లో పీజీ చదువుతూ రాఖీ పండగ కోసం స్వగ్రామం వచ్చాడు. శనివారం ఉదయం తన అక్కా-చెల్లెళ్లతో రాఖీలు కట్టించుకున్న అనిల్ మధ్యాహ్నం ఇంట్లో నిద్రపోయాడు. సాయంత్రం అయినప్పటికీ లేవకపోవడంతో కుటుంబ సభ్యులు నిద్ర లేపేందుకు యత్నించారు. అయితే అతడిలో ఎలాంటి చలనం లేకుండా ఉండడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన జగిత్యాలలోని ఏరియా అసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అనిల్ గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తిర్మలాపూర్‌కు చెందిన అన్వేష్ అనే యువకుడు చిన్నతనం నుంచి తలసేమియాతో బాధపడుతూ శనివారం మృతిచెందడంతో బాధిత కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.

ఒంటరితనం భరించలేక ..
ఉరి వేసుకుని ఆత్మహత్య

గంగాధర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం మధురానగర్‌లో ఒంటరితనం భరించలేక ఉరివేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాల మండలం నమిలికొండకు చెందిన అల్లకుంట గంగారాం(70) గంగాధర మండలం మధురానగర్‌లోని పెద్దకుమారుడు శ్రీనివాస్‌తో ఉంటున్నాడు. ఐదు సంవత్సరాల నుంచి గంగారాం భార్య, కూతురు, కొడుకు వరుసగా మృతిచెందారు. దీంతో బాధను తట్టుకోలేక మద్యానికి బానిసయ్యాడు. ఒంటరితనం భరించలేక బాధతో రెండు రోజులు క్రితం ఇంట్లో నుంచి వెళ్లాడు. కుటుంబసభ్యులు పలుచోట్ల వెదికినా ఆచూకీ దొరకలేదు. శనివారం ఇంటి షటర్లు తెరిచే సరికి ఉరివేసుకుని మృతి చెంది కనిపించాడు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



విద్యుత్ ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

- పకడ్బందీ కార్యాచరణ రూపొందించిన ట్రాన్స్‌కో అధికారులు
- పొలం బాటతో రైతుల సమస్యలు పరిష్కారం

మెట్‌పల్లిటౌన్/రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ట్రాన్స్‌కో అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ప్రతి సెక్షన్‌లో కనీసం రోజుకు రెండు చొప్పున ప్రమాదాలకు అవకాశం ఉన్న స్థలాలను గుర్తించి వాటిని సరిదిద్ది ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లకు, సిబ్బందికి లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనికి అనుగుణంగా మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ అవగాహన కార్యక్రమాలతో పాటు పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో 1,61,340 సర్వీసులు ఉండగా అందులో వ్యవసాయ కనెక్షన్లు 59,844 ఉన్నాయి.

● కదిలిన విద్యుత్ యంత్రాంగం

కొద్ది రోజుల నుంచి డివిజన్ వ్యాప్తంగా ప్రతి సెక్షన్‌లో క్షేత్ర స్థాయి సిబ్బంది తాము గుర్తించిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటిని సరిదిద్దే పనికి ఉపక్రమించారు. చిన్న పనులను స్థానిక సిబ్బంది నిర్వహిస్తూ, పెద్దవాటిని కాంట్రాక్టర్ల ద్వారా చేయిస్తూ రోజువారీగా ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారులకు అప్లోడ్ చేస్తున్నారు. దీంతో ప్రతి రోజు ఏ సెక్షన్‌లో ఏ పని జరుగుతున్నదో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్ సమస్యలు, సామర్థ్యం పెంపుదల, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, కొత్త కనెక్షన్ల మంజూరు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు, వంగిపోయిన స్తంభాలు, వదులుగా వేలాడుతున్న తీగలు తదితర అంశాలపై దృష్టి సారించారు.



ఆరపేట వద్ద పొలంలో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ఇది నిరంతర ప్రక్రియ

-జి.మధుసూదన్, డీఈ, మెట్‌పల్లి



ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం. స్వీయ రక్షణ జాగ్రత్తలు తీసుకోకుండా పని చేసే సిబ్బందిని గుర్తించి వారి జీతంలో కోత విధిస్తున్నాం.

నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు

-దురిశెట్టి మనోహర్, ఏడీఈ, మెట్‌పల్లి



ప్రతీ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలపై క్షేత్ర స్థాయి సిబ్బంది దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాబోయే కాలంలో విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలనేదే మా లక్ష్యం. అందుకు సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

● ప్రతీ వారం పొలం బాట..

క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా రైతుల వద్దకే వెళ్ళి మాట్లాడి తక్షణం పరిష్కరించడానికి ప్రతీ వారం ఒక రోజు పొలం బాట కార్యక్రమాన్ని రూపొందించినట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ల ఓవర్‌లోడ్ సమస్యలు, సామర్థ్యం పెంపుదల తదితర అంశాలపై రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పొలం బాటలో ఆయా సమస్యలను పరిష్కరిస్తున్నారు. విద్యుత్ సిబ్బందికి సమాచారం లేకుండా రైతులు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఫ్యూజ్‌లు మార్చకుండా ట్రాన్స్‌కో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న రెండు బైక్‌లు

● ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి అనిల్ బ్యాండు కొట్టడానికి వెళ్లి తిరిగి లింగాపూర్‌కు వెళ్తున్నాడు. ఈక్రమంలో మెట్‌పల్లి గ్రామానికి చెందిన బాకారపు అజయ్ మెట్‌పల్లి నుంచి చింతలపల్లికి వెళ్తుండగా, లింగాపూర్-చింతలపల్లి గ్రామాల మధ్యలోని మూలమలుపు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొట్టాయి. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108లో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామశివారులోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై శనివారం ఆర్టీసీబస్సు, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో జయశంకర్‌భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన దేవేందర్, రాజు, మహేశ్, మణికాంత్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దేవేందర్, రాజు, మహేశ్, మణికాంత్ కలిసి కారులో సిరిసిల్ల నుంచి రాచర్లబొప్పాపూర్ మీదుగా గంభీరావుపేటకు వెళుతున్నారు. కామారెడ్డి నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న సిరిసిల్ల ఆర్టీసీ డిపో బస్సు ఎదురుగా ఢీకొట్టింది. కారు పూర్తి దెబ్బతింది. కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కేసు

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై శనివారం గోదావరిఖని టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యైటింక్లయిన్ కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియం సమీపంలో వాటర్ ట్యాంక్ వద్ద మేతమేస్తున్న ఆవులను అల్లూరుకు చెందిన గంట యాకయ్య, గంట సారయ్య, ఆవుల కొంరయ్యలు మరికొందరితో కలసి తాళ్లతో ఆవులను బంధించి బలవంతంగా ఆటో ట్రాలీలోకి ఎక్కిస్తుండగా అటుగా పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులకు పట్టుబడ్డారు. ఏఎస్సై కృష్ణ ముగ్గురిని అదుపులోకి తీసుకుని ట్రాలీతో పాటు స్టేషన్‌కు తరలించారు. ముగ్గురిని విచారించిన అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాదరావు తెలిపారు. పశువులను దండించడం, అక్రమంగా తరలించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విత్తన వ్యాపారి మృతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మంకమ్మతోటలోని కొత్తలేబర్ అడ్డా వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడు ప్రమాదంలో సీడ్‌వ్యాపారి చాడకిషన్‌రెడ్డి (57) మృతిచెందాడు. అతడిభార్యకు గాయాలయ్యాయి. కరీంనగర్ రెండోటౌన్ సీఐ సృజన్‌రెడ్డి వివరాల ప్రకారం... పెగడపల్లి మండలం నామాపూర్‌కు చెందిన చాడ కిషన్‌రెడ్డి సీడ్‌వ్యాపారం చేస్తూ కరీంనగర్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి తన భార్య రమాదేవితోకలిసి బైక్‌పై మంకమ్మతోట నుంచి జ్యోతినగర్ వెళ్తున్నాడు. వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టడంతో కిషన్‌రెడ్డి, అతడి భార్యకు గాయాలయ్యాయి. ఇద్దరినిప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కిషన్‌రెడ్డి మృతి చెందాడు. మృతుడి సమీప బంధువుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కిషన్‌రెడ్డి ఇద్దరు కూతుళ్లు ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు.

పోలీస్ పహారా మధ్య యూరియా పంపిణీ

● యూరియా వచ్చిందనే సమాచారంతో ఉదయాన్నే చెప్పులు లైన్లో పెట్టిన రైతులు



వెన్కేపల్లి ఎల్ఎస్‌సీఎస్ వద్ద రైతులను ఒకరి తర్వాత ఒకరిని యూరియా కోసం పంపిస్తున్న పోలీసులు

సైదాపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెన్కేపల్లి విశాల సహకార సంఘంలో శనివారం వ్యవసాయాధికారుల పర్య వేక్షణ, పోలీసుల పహారాలో సొసైటీ సిబ్బంది రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా వచ్చిందనే సమాచారంతో రైతులు ఉదయమే పెద్దఎత్తున సొసైటీ గోదాముకు వచ్చి చెప్పులు లైన్లో పెట్టారు. విషయం తెలుసుకున్న వ్యవసా యాధికారులు గోదాము వద్దకు వెళ్లి యూరియా సరిపడా ఉందని ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు సర్దిచెప్పి లైన్లో నిలబెట్టారు. సొసైటీ సిబ్బంది, వ్యవసాయాధి కారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీ సులు గోదాము వద్దకు చేరుకొని రైతులను ఒకరి తరువాత ఒకరు యూరియా తీసుకునేలా చూశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరారు.

● బీఆర్ఎస్ నాయకుల ఆందోళన..

యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారనే సమాచారంతో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వెన్కేపల్లి సొసైటీ గోదాముకు చేరుకొని కొంతసేపు ఆందోళన చేపట్టారు. రైతులకు సరిపడా యూరియా అందించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా పంపిణీచేయాలని డిమాండ్‌చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించడంతో కాంగ్రెస్‌ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య అన్నారు. పండగపూట ప్రశాంతత లేకుండా యూరియా కోసం లైన్లో నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవతీసుకొని రైతులకు సరిపడా యూరియా అందించాలన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూర్‌వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనిమహిళ మృతిచెందింది. గ్రామంవద్ద శుక్రవారంరాత్రి రోడ్డుదాటుతున్న యాసర్ల అంజమ్మ(50) గుర్తు తెలియని వాహనం ఢీకొందని, తీవ్రగాయాలతో ఆమె మృతి చెందిందని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసినట్లు, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం వెతుకుతు న్నట్లు పేర్కొన్నారు.

మహిళ ఆచూకీ లభ్యం

● కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



మహిళను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

కోనరావుపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ ఆచూకీ లభ్యం కావడంతో కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి కుటుంబసభ్యులకు శనివారం అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన పులి లక్ష్మి ఈనెల 7న ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కొడుకు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు. కాగా, శనివారం కనగర్తి, మల్కపేట గ్రామాల రోడ్డు పక్కన చెట్ల పొదల్లో మహిళ మతిస్థిమితం లేకుండా పడిపోయి ఉండగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

కొత్త కవుల వేదిక కరీంనగర్

● 148వ ఎన్నీల ముచ్చట్లలో డాక్టర్ రఘురామన్



మాట్లాడుతున్న డాక్టర్ రఘురామన్

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొత్త కవులకు వేదికగా కరీంనగర్ నిలుస్తోందని, కవిత్వ రచనకు శిక్షణ ఇచ్చే కార్యశాల ఎన్నీల ముచ్చట్లని సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామన్ అన్నారు. శనివారం పౌర్ణమి సందర్భంగా ఐఎంఏ హాల్‌లో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 148వ ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల సాహిత్యాభిమానులు ఉత్తమకవిత్వం కోసం కరీంనగర్‌వైపు చూస్తున్నారన్నారు. అనంతరం ఇటీవల దాశరథిపురస్కారాన్ని అందుకున్న అన్నవరం దేవేందర్‌ను డాక్టర్ రఘురామన్, డాక్టర్ సీహెచ్ విజయ్‌కుమార్ సన్మానించారు. అనంతరం రచయితలు తమ రచనలను వినిపించారు. తెరవే అధ్యక్ష,కార్యదర్శులు సీవీకుమార్, దామరకుంట శంకరయ్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పీఎస్ రవీంద్ర, నడిమెట్ల రామయ్య, కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, వెల్మల కృష్ణారావు,చైతన్యవిజయశ్రీ, జలందర్‌రెడ్డి, యుగంధర్, ఖాలిద్, మురళి, సమ్మయ్య, రమణయ్య, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

మల్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం శనివారం పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం భక్తులతో రద్దీగా మారింది. వేలాదిగా భక్తులు అంజన్నసన్నిధికి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేకాలు ఇతరత్రా పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



కొండగట్టులో ఆలయం ముందు భక్తులు

భూ సమస్య పరిష్కరించాలని టవరెక్కిన రైతు



టవర్‌పై రైతు ప్రకాశ్‌రెడ్డి

ధర్మారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తన పాలుకు వచ్చిన భూమిని తన అన్న అక్రమంగా పట్టా చేసుకున్నాడని, తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ ఓ రైతు టవర్‌ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. ధర్మారం మండలంలోని నల్లలిం గయ్యపల్లి గ్రామానికి చెందిన యాళ్ల ప్రకాశ్‌రెడ్డికి సంబంధించిన 29 గుంటల భూమి తనఅన్న యాళ్ల నర్సింహారెడ్డి అక్రమంగా పట్టా చేసుకుని దున్నుకుంటున్నాడని ఏళ్లు గడుస్తున్నా తన సమస్యకు పరిష్కారం కావడం లేదని ప్రకాశ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. శనివారం తన భూమిని నర్సింహారెడ్డి ట్రాక్టర్‌తో దున్నుతుండగా అడ్డుకోగా తన అన్నతోపాటు అతని కుమారుడు జగదీశ్వర్ రెడ్డి తనపై దాడికి యత్నించారని తెలిపారు. 13సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగినా సమస్యపరిష్కారం కాకపోవడంతో జీవితంపై విరక్తిచెంది పురుగులమందు డబ్బాతో టవర్ ఎక్కినట్లు తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రకాశ్‌రెడ్డితో ఫోన్ మాట్లాడి నచ్చజెప్పారు. సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో ప్రకాశ్‌రెడ్డి టవర్ దిగాడు. ఏళ్లుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది టవర్ ఎక్కినట్లు ప్రకాశ్‌రెడ్డి తెలిపారు.

వేంకటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ ప్రారంభం



గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

కొడిమ్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని భక్తులు ప్రారంభించారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో గోపూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు ఆలయ పూజారి నాగరాజు రమేష్ నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని, పూడూర్ సాయిబాబా ఆలయాల్లో గ్రామస్తులకు భక్తులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేశం, సభ్యులు, దాతలు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఆదివాసీలపై హింసను అరికట్టాలి



నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

పెద్దపల్లి కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద శనివారం పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ప్రజాసంఘాలు నిరసన చేపట్టాయి. అంతర్జాతీయ ఆది వాసీల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సామ్రాజ్యవాదులకు, బహుళ జాతి కంపెనీలకు అపార ఖనిజ సంపదను దోచిపెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడవి బిడ్డలను హింసిస్తోందని విమర్శించారు. బస్తర్‌లో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటు చేసి 8 లక్షల పారామిలటరీ పోలీసులతో బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా ఆదివాసీలను కనుమరుగయ్యేలా చేస్తున్నా రని ఆవేదన చెందారు. 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2015లో ఆపరేషన్ సమాధాన్, 24లో ఆపరేషన్ కార్ పేరుతో ఆరు నెలల పసిపాప మండ్లి సోడి నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు నిర్దాక్షిణ్యంగా చంపివేస్తున్నారని అన్నారు. 13 నెలల్లోనే 600 ఆదివాసీ ప్రజలను ప్రభుత్వం చంపి వేసిందన్నారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంకూరి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, పౌరహక్కుల ప్రజా సంఘాల నాయకులు వినోద్, ఎరుకల రాజన్న, కట్ట విశ్వనాథ్, రత్నకుమార్, రామిల్ల బాపు, గాండ్ల మల్లేష్, యాదవనేని పర్వతాలు, బండారి రాజలింగయ్య, నక్క సత్యనారాయణ, బండి శంకర్ గౌడ్, బియ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన కారు

శంకరపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి కల్వర్టులోకి దూసుకెళ్లగా పెను ప్రమాదం తప్పింది. ఓ వ్యక్తి తన కారులో శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో తాడికల్ గ్రామ శివారులో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న కల్వర్టులో పడిపోయి పొలంలోకి దూసుకెళ్లింది. గమనించిన స్థానికులు కారులోని వ్యక్తిని బయటకు తీశారు. ఆయన క్షేమంగానే ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపాడా లేక ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడిపోయిందనే విషయం తెలియాల్సి ఉంది.

పిడుగు పడి గొర్రెలు మృతి

మంథనిరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాన్‌సాయిపేట గ్రామశివారులోని అటవీప్రాంతంలో శనివారం పిడుగుపడి ఒక మేక, 15 గొర్రెలు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం నుంచి ఎల్లయ్యే అనే గొర్రెల కాపరి మేత కోసం తన మేకల, గొర్రెల మందతో వెళ్లగా ఒక్కసారిగా కురిసిన వర్షానికి తోడు పిడుగుపడి మేక, గొర్రెలు మృతిచెందినట్లు తెలిపారు. తనకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు ఎల్లయ్య కోరారు.

యూపీఎస్సీలో రుక్మాపూర్ యువకుడి ప్రతిభ

● ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు ఎంపిక


భానుప్రసాద్

చొప్పదండి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ నిర్వహించిన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్-24 (ఈఎస్ఈ)కు చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని భానుప్రసాద్ ఎంపికయ్యాడు. గతేడాది యూపీఎస్సీ2024లో నిర్వహించిన ఈఎస్ఈ(ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్) మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి ఎలక్ట్రానిక్స్ టెలికాం ఇంజనీరింగ్ విభాగంలో భానుప్రసాద్ ఎంపిక అయ్యాడు. ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జాం ఫలితాలను యూపీఎస్సీ మేలో విడుదల చేయగా రెండో జాబితాను శుక్రవారం విడుదల చేసింది. ఈ జాబితాలో భానుప్రసాద్‌కు చోటుదక్కింది. జాతీయ స్థాయిలో ప్రవేశపరీక్ష నిర్వహించగా 40వ ర్యాంక్ సాధించిన భానుప్రసాద్ మూడో ప్రయత్నంలో ఎంపిక య్యాడు. ఇంటర్ వరకు కరీంనగర్‌లో చదివి, హైదరాబాద్ సీబీఐటీలో బీటెక్ పూర్తిచేసిన భానుప్రసాద్ ప్రైవేట్‌కంపెనీలో కొంతకాలం ఉద్యోగం చేశాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోగా తల్లి వ్యవసాయం చేసుకుంటూ కొడుకును చదివించింది. భానుప్రసాద్ ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు ఎంపిక కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బస్టాండ్‌లో రద్దీని పరిశీలించిన ఆర్ఎం


సిబ్బందికి ఆహారప్యాకెట్లు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

భగత్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ బస్‌స్టేషన్‌లో రాఖీ పౌర్ణమి రద్దీని కరీంనగర్ రీజినల్ మేనేజర్ బిరాజు, డిప్యూటీరీజినల్ మేనేజర్ ఎస్. భూపతిరెడ్డి పరిశీలించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా విధినిర్వహణలో ఉన్నసిబ్బందికి ఆహారప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్‌లు విజయమాధురి, ఎం శ్రీనివాస్, పి విజయలక్ష్మి పాల్గొన్నారు.



పండుటాకుల బతుకుల్లో వెలుగు రేఖ..

● తల్లడిల్లే వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న శ్రీరామసాయి వృద్ధాశ్రమం
● ఆశ్రమంలో 21 మంది వృద్ధులు

ఇల్లందకుంట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీరామసాయి వృద్ధాశ్రమం పండుటాకుల బతుకుల్లో వెలుగు నింపుతోంది. 21మంది వృద్ధులు ఆశ్రమంలో ఉంటున్నారు. మలిసంధ్యలో కొడుకులు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లతో ముచ్చట్లు పెడుతూ కాలక్షేపం చేయాల్సిన వృద్ధులు ఆదరణకు దూరమవడంతో వారిని అక్కున చేర్చుకొని ఈ ట్రస్టు పలువురికి నీడనిస్తుంది.

● విశాలమైన గదులు..

దాతల సహాయ సహకారాలతో కోట్లాది రూపాయలతో సుమారు 25గదులను అన్ని వసతులతో నిర్మించారు. ఈ ఆశ్రమాన్ని 2017అక్టోబరు 14న అప్పటి మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించగా ప్రస్తుతం 21మంది వృద్ధులు ఆశ్రమం పొందుతున్నారు.

● ఆహ్లాదకరమైన వాతావరణం...

రెండెకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఆశ్రమంలో పూలమొక్కలు, నీడనిచ్చే రకరకాల చెట్లు ఉండడం వల్ల ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా ఉంటున్నారు. అంతేకాకుండా ఆశ్రమంలో దేవాలయం, చక్కటి గార్డెనింగ్, కూర్చోడానికి బెంచీలు, వృద్ధులకు ఆసరాగా ఉపయోగపడుతున్నాయి.

● మెనూ ప్రకారం భోజనం...

ఉదయం 7గంటలకు టీ, 9గంటలకు అల్పాహారం, 10:30గంటలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 1:30గంటలకు భోజనం, 3గంటలకు విశ్రాంతి, సాయంత్రం 4:30గంటలకు బిస్కెట్స్, టీ, 6గంటలకు విశ్రాంతి, రాత్రి 7గంటలకు భజన, 7:30గంటలకు విశ్రాంతి, 8:30గంటలకు భోజనం అనంతరం నిద్రకు ఉపక్రమణ.

మంచి భోజనం పెడుతున్నారు



- మల్లారెడ్డి, వృద్ధుడు, కుందనపల్లి

శ్రీరామసాయి మానవ సేవాచారిట్రబుల్ ట్రస్టు ఈ ఆశ్రమం ప్రారంభించినప్పటి నుంచి ఇక్కడే ఉంటున్నాను. ఇక్కడ సమయానికి అనుగుణంగా భోజనం పెడుతున్నారు. విశాలమైన గదులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో హాయిగా ఉంది.

మంచిగానే చూసుకుంటున్నారు.



- ఐలమ్మ, వృద్ధురాలు, రాచపల్లి

మూడు సంవత్సరాలుగా ఆశ్రమంలో ఉంటున్నాను. ఇక్కడ మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. మంచిగానే చూసుకుంటున్నారు. కన్నవారిని సైతం మరిచిపోయేలా ఇక్కడ ఉన్నటువంటి వారితో కలిసిమెలిసి కాలక్షేపం చేసుకుంటూ జీవిస్తున్నాం.


ఇల్లందకుంటలోని శ్రీరామసాయి వృద్ధాశ్రమం

దాతలు ముందుకు రావాలి



- బచ్చు శివకుమార్, ట్రస్టు కార్యదర్శి, ఇల్లందకుంట

ఈ ఆశ్రమాన్ని దాతల ఆర్థిక సహాయ సహకారాలతో నడిపిస్తున్నాం. దాతలు ఎవరైనా ఉంటే మలిదశలో ఉన్నటువంటి వృద్ధులకు అండగా విరివిగా విరాళాలు అందజేసి ఆశ్రమ అభివృద్ధికి కృషి చేయాలి.

తొమ్మిదేళ్లుగా ఆశ్రమాభివృద్ధికి కృషి..



- ఆదిరెడ్డి, ట్రస్టు మేనేజర్, ఇల్లందకుంట

వృద్ధాశ్రమం స్థాపించినప్పటి నుంచి మా వంతుగా, దాతల సహకారాలతో ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఇందులో ఉండే వృద్ధులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉంటున్నారు. ట్రస్టు డెవలప్‌మెంట్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

దోస్త్ స్పాట్ అడ్మిషన్లలో ప్రభుత్వ డిగ్రీకళాశాలలకు అవకాశం ఇవ్వాలి

గణేశ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వివిధకారణాల చేత ఇప్పటివరకు రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లు పొందని విద్యార్థులకు కల్పిస్తున్న దోస్త్ స్పాట్ అడ్మిషన్ల సౌకర్యం అన్ని ప్రభుత్వ డిగ్రీకళాశాలలకు వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వకళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్‌రెడ్డి శనివారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల13,14వ తేదీల్లో స్పాట్‌అడ్మిషన్లు చేపట్టనున్నట్లు దోస్త్ కన్వీనర్ షెడ్యూల్ ప్రకటించారని తెలిపారు. వాటిలో కేవలంప్రైవేట్ కళాశాలలకు మాత్రమే అవకాశం కల్పించారని, ఇది పూర్తిగా అర్థరహితమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకసంఘం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా అధ్యాపకమిత్రులు వాల్‌పోస్టర్ల ద్వారా, కరపత్రాలద్వారా ప్రచారంచేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలియజేస్తూ, ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.

కొండెక్కిన కొబ్బరి కాయ

● రూ. 35 నుంచి రూ.40 పలుకుతున్న ధర
● రెండు నెలల్లో రూ.20 పెంపు
● శ్రావణమాసంలో భక్తులకు ఇబ్బందులు

హుజూరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కొండామంటే కొబ్బరికాయల ధరలు కొండెక్కాయి. రెండు నెలలుగా కొబ్బరికాయ ధరలు పెరుగుతూ వస్తుండడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి వరకు బహిరంగ మార్కెట్లో రూ.20కి దొరికిన కొబ్బరికాయ, ప్రస్తుతం పట్టణాల్లో రూ.35, గ్రామీణ ప్రాంతాల్లో రూ.40కి విక్రయిస్తున్నారు. వ్యాపారులు సిండికెట్ కావడమే కారణమని పలువురు అంటున్నారు. ఈ కొబ్బరికాయలు ఆంధ్రా, కేరళ, తమిళనాడు రాష్ర్టాల నుంచి దిగుమతి అవుతున్నాయి. కానీ ప్రస్తుతం మార్కెట్‌కు తగ్గట్టుగా కొబ్బ రికాయలు దిగుమతి కావడంలేదు. వచ్చిన కొబ్బరికాయలు కూడా చిన్నవిగా ఉంటున్నాయి. దిగుమతి అయిన కొబ్బరి



కాయలు సైతం ఐదారు రోజుల కంటే ఎక్కువ నిల్వ ఉండడం లేదు. శ్రావణమాసంలో ఎక్కువగా భక్తులు దేవాలయాలకు వెళ్తుంటారు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో పోచమ్మ, భూదేవి ఉత్సవాలు జరుగుతున్నాయి. దేవుడికి నైవేద్యంగా కొబ్బరికాయలు కొడతారు. అధిక రేటు ఉన్నప్పటికీ భక్తులు కొబ్బరికాయలు కొనుగోలు చేస్తున్నారు.

● కొబ్బరికాయ ధరలు అమాంతంగా పెరిగాయి..

- ఆడెపు శ్రీనివాస్, స్థానికుడు, హుజూరాబాద్

శ్రావణమాసంలో కొబ్బరికాయ ధరలు అమాంతంగా పెరిగాయి. నెలరోజుల క్రితం రూ.20ఉన్న కొబ్బరికాయ నేడు పట్టణాల్లో రూ.35, గ్రామీణప్రాంతాల్లో రూ.40లకు విక్రయిస్తున్నారు. వచ్చిన కొబ్బరికాయలు నాసిరకంగా, చిన్నవిగా ఉంటున్నాయి. వారం రోజుల్లోనే కుళ్లిపోతున్నాయి.

ఆదివాసీ ప్రాంతాలపై ప్రభుత్వాల ఉక్కుపాదం

జ్యోతినగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ప్రాంతాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతూ పాశవిక హననానికి పాల్పడుతున్నారని సీపీఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయకార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లిడివిజన్ కార్యదర్శి తోకల రమేష్ ఆరోపించారు. శనివారం ఎన్‌టీపీసీలోని యూనియన్ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ అనే రాజకీయ సాంస్కృతిక సైనికవ్యూహం నేడు మధ్య భారతంలో కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో అప్రతిహతంగా కొనసాగుతూ ఆదివాసీల ప్రాంతాల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. పారామిలిటరీ సైన్యాలను, డిఆర్‌జీ తదితర పోలీసు, అటవీ అధికారులను వేలకోట్ల రూపాయాలు కుమ్మరించి ఆదివాసీలపైకి ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వనీతిని ఎండకడుతూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఆడేపు శంకర్, గూడూరి వైకుంఠం, రాయమల్లు, నర సయ్య, రాజయ్య, సురేష్, నాని పాల్గొన్నారు.

కాకతీయ కాలువకు 3 వేల క్యూసెక్కుల నీటి విడుదల


కాకతీయ కాలువకు విడుదల అవుతున్న నీరు

జగిత్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగు కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 3 వేల క్యూసెక్కుల నీటి విడుదలను శనివారం అధికారులు కొనసాగించారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ వరద నీరు పెరుగుతోంది. వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీగేట్లు ఎత్తివేయడం, విష్ణుపురి, అంబూరా, బాలేగావ్ తదితర ప్రాజెక్టులు నిండడంతో ఎస్సారెస్పీలోకి 14,630క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 40.583 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాకతీయ కాలువకు 3వేలక్యూసెక్కులు, సరస్వతీకాలువకు 300క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 150క్యూసెక్కులు, వరదకాలువకు 3వేల క్యూసెక్కులు, అలీసాగర్ ఎత్తిపోతల పథకానికి 360క్యూసెక్కులు, గుత్పా ఎత్తిపోతల పథకానికి 360 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 462 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 32.807 టీఎంసీల వరద నీరువచ్చి చేరగా, 5.011 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

సాంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ఇల్లంతకుంట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) సాంప్రదాయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వ్యవస్థ ప్రముఖ్ మండె మల్లికార్జున్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచపరివర్తన అంశాలైన పర్యావరణ పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సమరస్యత, స్వదేశి ఉత్పత్తుల వినియోగం, పౌర నియమాలు పాటించడంపై అవగాహన కల్పించారు. రక్షాబంధన్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపెల్లి మహేష్, కాసుపాక కిషన్, నాగసముద్రాల బాలకృష్ణ, బొల్లం ధనుంజయ్, కంకటి శ్రీకాంత్‌లతో పాటు స్వయంసేవకులు పాల్గొన్నారు.

దక్షిణ భారత సాహిత్యోత్సవంలో పెద్దింటి, పత్తిపాక



పెద్దింటి అశోక్, పత్తిపాక మోహన్

సిరిసిల్ల ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో బుక్ బ్రహ్మ ఫౌండేషన్ దక్షిణ భారత స్వరాలు పేరుతో ఈనెల8 నుంచి నిర్వహిస్తున్న సాహిత్యోత్సవంలో శనివారం సిరిసిల్లకు చెందిన కథకులు, సినీ రచయిత పెద్దింటి అశోక్, సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్‌లు పలు సదస్సుల్లో వక్తలుగా పాల్గొన్నారు. పెద్దింటి ప్రాంతీయ అస్తిత్వం సదస్సులో తెలంగాణ భాష అస్తిత్వ చేతనలపై మాట్లాడారు, మరో సదస్సులో పెద్దింటి సాహిత్యకారులు-సినీ రచనలు అంశంపై చర్చల పాల్గొన్నారు. బాల సాహిత్యం-రచనా కళా సదస్సులో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ తెలుగు బాల సాహిత్యం, భాష, నాడు-నేడు అంశాలపై చర్చించారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

సుల్తానాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసంలో శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని స్థానిక స్వప్న కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లంకి ప్రభాకర్, వొల్లాల అంజయ్య, నార్ల శ్రీనివాస్, పురుషోత్తంరావు, శ్రావణ్, అల్లాడి భగవాన్, భాగ్యమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బొంత కుంటపల్లి రామాలయంతోపాటు పలు వైష్ణవాలయాల్లో కళ్యాణోత్సవాలు జరిగాయి.


సుల్తానాబాద్‌లో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

లంబాడిపల్లిలో..

మల్యాల: మండలంలోని లంబాడిపల్లిలో గల పద్మావతీ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రావణ నక్షత్రం పుర్కరించుకొని శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరుపగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇకనుంచి ప్రతినెలా శ్రావణనక్షత్రం రోజున కళ్యాణం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. అర్చకులు వికాస్ శుక్లా, విజయ్ సముద్రాలతో పాటు చైర్మన్ మరాఠి సత్తయ్య పాల్గొన్నారు.

వైభవంగా రుగ్వేద, యజుర్వేద ఉపాకర్మలు

● వేద మంత్రాలతో మార్మోగిన రాజన్న ఆలయ పరిసరాలు


అద్దాల మండపంలో యజ్ఞోపవీతం గావిస్తున్న రుగ్వేద బ్రాహ్మణులు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి సందర్భంగా వేములవాడ పట్టణంలోని రుగ్వేద, యజుర్వేద బ్రాహ్మణులు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని అద్దాల మంటపంలో రుగ్వేద బ్రాహ్మణులు, నాగిరెడ్డి మంటపంలో యజుర్వేద బ్రాహ్మణులు ఆలయ స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్ ఆధ్వర్యంలో ఉపాకర్మను ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన అగ్రహారంలోని 128 కుటుంబాలకు చెందిన బ్రాహ్మణులు సంప్రదాయ పద్ధతిలో ఆలయానికి చేరుకుని యజ్ఞోపవీతంలో పాల్గొన్నారు. యజ్ఞోపవీతంలో భాగంగా ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, అర్చకులు మామిడిపల్లి శరత్ గోపన్నగారి గణేష్, చందుల ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలు వేదమంత్రాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమానికి 300కు పైగా బ్రాహ్మణులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరామకృష్ణ, రవిందర్, ప్రతాప చంద్రమౌళి, మామిడిపల్లి రాజన్న, గర్శకుర్తి వెంకటేశ్వర్లు, పురాణం రాము, చొప్పకట్ల భాను, మల్లికార్జున్, గోపి, కృష్ణచంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో నెలకొన్న భక్తుల రద్దీ

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు స్వామివారి దర్శనానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాజన్నను దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాధికారులు చర్యలు చేపట్టారు.


నాగిరెడ్డి మండపంలో యజ్ఞోపవీతంలో పాల్గొన్న యజుర్వేద బ్రాహ్మణులు


రాజన్న దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

ధర్మపురి క్షేత్రంలో ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

ధర్మపురి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని స్థానిక బ్రాహ్మణ సంఘంలో వేదపండితులు కాసర్ల వంశీకృష్ణ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కలశ గణపతి పూజ, పృథ్విపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, ఉపాకర్మ ఉత్సవం జరిపారు. అనంతరం వేదబ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతాధారణ చేశారు. కార్యక్రమంలో ధర్మపురిపట్టణ బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షుడు ఇందారపు రామయ్య, ప్రధానకార్యదర్శి నందగిరి గిరిధర్, సంగనభట్ల దినేష్, మధ్వాచారి రాంకిషన్, కొరిడె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● ధర్మపురిక్షేత్రంలో శ్రీవైష్ణవులు, పద్మశాలి కులస్థులు యజ్ఞోపవీతాధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవైష్ణవులు తమ ఇళ్లలో, శ్రీ మార్కండేయస్వామి ఆలయంలో పద్మశాలి కులస్థులు యజ్ఞోపవీతాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కొంక సుధీర్‌పాల్గొన్నారు.


ధర్మపురిలో పద్మశాలి సేవా సంఘంలో యజ్ఞోపవీత ధారణ

● లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ..

శ్రావణ మాసం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ పెరి గింది. లక్ష్మీనరసింహస్వామి అనుబంధ శ్రీఉగ్రనరసింహ, శ్రీవేంకటేశ్వర, శ్రీరామలింగేశ్వర స్వామి, గణపతి ఆలయాల్లో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు ప్రత్యేకపూజలు చేశారు. ఆలయం పక్కన ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలిచైర్మన్ జక్కు రవీందర్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు.

● మంత్రి అడ్లూరి పూజలు..

లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం సందర్శించారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు ఆలయం వద్ద ఆయనకు వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు


ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ఘనంగా రక్షాబంధన్





మంత్రి అడ్లూరికి రాఖీ కడుతున్న ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కి రాఖీ కడుతున్న సోదరి సమత, జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు రాఖీ కడుతున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు పట్టణాలు, గ్రామాల్లో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత, పులి సునీత, రాగుల జ్యోతి తదితరులు రాఖీలు కట్టారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌కు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, ఇతర మహిళా నేతలు రాఖీలు కట్టారు. పట్టణంలోని పలు ప్రయివేటు కార్యాలయాలు, ఆధ్యాత్మిక సంస్థలు, దేవాలయాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, యువజన సంఘాల సభ్యులు, మహిళా నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

●**జగిత్యాలరూరల్:** జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోదరమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి తమ ప్రేమ అనురాగాలను చాటుకున్నారు.

● **కోరుట్ల:** పట్టణంలోని జువ్వాడి భవనంలో కాంగ్రెస్ మహిళా నాయకులు మచ్చ కవిత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులతో పాటు పార్టీ నేతలకు రాఖీని కట్టి వేడుకలను నిర్వహించారు. రాఖీ పౌర్ణమి వేడులను పురస్కరించుకోని పట్టణం సందడిగా మారింది పట్టణానికి వచ్చే మహిళలతో పూర్తిగా సందడిగా మారింది. కొత్త బస్టాండ్ ప్రాంతంలో వ్యాపారులు జాతీయ రహదారిని అనుకోని రాఖీలు విక్రయించడానికి ఏర్పాటు చేసుకున్న కౌంటర్ల వద్ద అధిక సంఖ్యలో మహిళలు కొనుగోలు చేయ్యడానికి రావడంతో సందడిగా మారింది. అదే విధంగా పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్, స్వీట్ హౌజ్ దుకాణాలు కిటకిటలాడాయి.

● **మెట్‌పల్లిటౌన్:** పట్టణంలో శనివారం రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు సోదరి సమత రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే సోదరి ఆశీస్సులు తీసుకోని నియోజకవర్గ ప్రజలకు రక్షబంధన్ శుభాకంక్షాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రవీంద్ర బాలికల కాలేజ్‌లో రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు లయన్స్ క్లబ్ సభ్యులకు రాఖీ కట్టారు. సోదరీమణులు రాఖీ కట్టి నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష అంటు రక్షబంధన్ వేడుకలు జరుపుకున్నారు.

● **మల్లాపూర్:** శ్రావణ మాసంలోని అతి ముఖ్యమైన పండుగ రాఖీ వేడుకలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోని ఆయాలకు భక్తులు పొటెత్తారు. ధాంరాజు పల్లిలోని మార్కండేయ ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, విశేష పూజలు జరిపారు. గాయిత్రి దేవిని స్మరించుకుని జంధ్యము మార్చుకున్నారు. అనంతరం రక్షా బంధన్ వేడుకల్లో భాగంగా సోదరిమణులు సోదరులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించుకున్నారు. ఇండ్లల్లో అక్కాచెల్లెలు, అన్నదమ్ములతో సందడి నెలకొంది.

● **వెల్గటూర్:** మండలం లోని వివిధ గ్రామాలలో రాఖీ పూర్ణిమ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సోదరులకు, సోదరీమణులు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. అనంతరం స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. కాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డిలకు ఏఎంసీ చైర్మన్ గోపిక, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజులలు రాఖీలు కట్టారు.

● **పెగడపల్లి:** పెగడపల్లి మండలంలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆప్యాయతకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కలు, చెల్లెళ్ళు అన్నదమ్ముల ఇండ్లకు వెళ్లి రాఖీలు కట్టి పండుగను ఆహ్లాదంగా జరుపుకున్నారు. ఆలయాలలో సైతం భక్తుల సందడి నెలకొంది.

●**గొల్లపల్లి:** గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఇల్లు ఆడపడచుల రాకతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా అన్నా-తమ్ముళ్లకు అక్కా-చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీర్వా దాలు తీసుకున్నారు. సోదరులు తమ సోదరిమణులకు కట్నాలు, గిఫ్ట్‌లు బహూకరించారు. రాఖీ పండగ పర్వదినంను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో క్రిక్కిరిసి పోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో తమ ఇష్టదేవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్టీసీ బస్సులు మహిళా ప్రయాణీకులతో కిక్కిరిసిపోయాయి. బస్సుల రాకపోకల్లో జాప్యం నెలకొనడంతో ప్రయాణీకులు కొంత అసౌకర్యానికి లోనయ్యారు. పండగ పూట అదనపు బస్సులు నడిపితే బాగుండేది అంటూ ప్రయాణీకులు వాపోయారు.

●**కథలాపూర్:** మండలంలోని తక్కళ్ళపల్లి మాజీ సర్పంచ్ మొలిగె లక్ష్మీశ్రీనివాస్ శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పోసానిపేటకు చెందిన మహమ్మద్ అజారోద్దీన్‌కు రాఖీ కట్టారు. అన్నా, చెల్లెల ఆత్మీయత, అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండగకు తమ ఇంటికి రావడంతో అజారోద్దీన్‌కు రాఖీ కట్టినట్టు మాజీ సర్పంచ్ తెలిపారు. అజారోద్దీన్ మెట్‌పల్లి ఆర్డీఓ కార్యాలయంలో జూనియర్ అసిసెంట్‌గా పనిచేస్తున్నాడు.

●**కొడిమ్యాల:** మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం రక్షా బందన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని, వెంకటేశ్వర స్వామి, సాయిబాబా ఆలయాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షా బందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజారి నాగరాజు రమేష్ గోమాతా పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, స్వయం సేవకులు ఆదిరెడ్డి, దేవేందర్, జనార్దన్, రామస్వామి భక్తులు పాల్గొన్నారు.

● **రాయికల్:** రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ అన్నాతమ్ముళ్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పలు వ్యాపార సముదాయాలు, బస్టాండ్ ప్రాంతాలు ప్రజలతో రద్దీగా మారింది.

● **బీర్‌పూర్:** బీర్‌పూర్ మండలంలో శనివారం రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా చెల్లెలు నీవు నాకు రక్షా మనం దేశానికి రక్షా అంటు అన్నా తమ్ముళ్ళకు అక్కచెల్లెల్లు రాఖీలు కట్టి సోదరి భావాన్ని తెలిపారు. అక్కా చెల్లెల్లు అన్నా తమ్ముళ్ళకు రాఖీలు కట్టగా ప్రేమ అనురాగాలతో అక్కా చెల్లెళ్ళకు అన్నా తమ్ముళ్ళు చిరు కానుకలు సమర్పించి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తాజ మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి రాఖీ కడుతున్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అనిత, మెట్‌పల్లిలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి రాఖీ కడుతున్న విద్యార్థులు, కొడిమ్యాల మండలంలో భక్తులకు రక్షలు కట్టుతున్న స్వయంసేవకులు

పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి



మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న గౌడ సంఘం నాయకులు

రాయికల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 13న సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు తరలిరావాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డిని గౌడ సంఘం నాయకులు శనివారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఉత్కం సాయ గౌడ్, సారంగాపూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మోత్కూరి ప్రసాద్ గౌడ్, భూమా గౌడ్, లింగా గౌడ్, ముత్తా గౌడ్, గౌడ సంఘం నాయకులు తోడేటి శేఖర్ గౌడ్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ



పల్లకీ సేవ నిర్వహిస్తున్న పద్మశాలి సేవ సంఘం సభ్యులు

మెట్‌పల్లిటౌన్, ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కండేయ ఆలయంలో శనివారం శ్రావణ పూర్ణిమ పురస్కరించుకోని పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రక్షబంధన్ ఉత్సవ కార్యక్రమంలో ఘనంగా పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కండేయ స్వామి పల్లకిలో ఊరేగించారు.ప్రధాన వీధుల గుండా ఓంకారేశ్వరి ఆలయం వరకు వెళ్లి ఓంకారేశ్వర ఆలయం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కండేయ మందిర కమ్యూనిటీ హాల్లో జంధ్యాల పూర్ణిమ కార్యక్రమన్ని పద్మశాలి కుల బాంధవులు జంజనాలు వేసుకుని వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం,ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, నాయకులు అన్నం నాగరాజ్, గుంటుక గౌతం,సత్యనారాయణ , బేతు భాస్కర్, భీంగల్ ఎంపీడీఓ గంగుల సంతోష్, మామిడాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీల బహిరంగ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి

భగత్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్‌తో ఈ నెల 14న కరీంనగర్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి కోరారు. చింతకుంటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పాల్గొన్నారు.

నో సెల్ టవర్ సిగ్నల్

సెల్ టవర్లు లేని దమ్మయ్యపేట

ఇబ్బందుల్లో సెల్ వినియోగదారులు



కొడిమ్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దమ్మయ్యపేట గ్రామంలో నేటి వరకు ఎలాంటి సెల్ టవర్ లేక పోవటంతో సెల్‌ఫోన్ సిగ్నల్ రాక వియోగదారులు ఆందోళన చెందుతున్నారు. దమ్మయ్యపేట గ్రామంలో సెల్ ఫోన్ల వినియోగం ఎక్కువ కావటంతో టవర్ల నుండి సిగ్నల్ అందక సమాచారం చేరవేయటంలో తాము ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మయ్యపేట గ్రామానికి 6 కిలోమీటర్ల దూరంలో మండలంలోని సూరంపేట, 5 కిలో మీటర్ల దూరంలో మండలంలోని తిర్మాలాపూర్ గ్రామాల్లోని పలు కంపెనీల సెల్‌టవర్లతో అప్పుడప్పుడు వచ్చే సిగ్నల్‌తో తాము సెల్ ఫోన్‌లను వినియోగిస్తున్నామన్నారు. ఒక్కొక్క సమయంలో సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కథలాపూర్ సెల్ టవర్ సిగ్నల్ వస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచారానికి వచ్చిన ప్రస్తుత్త ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు తమ గ్రామానికి సెల్ సిగ్నల్ సరిగా లేదని విజ్ఞప్తి చేశామన్నారు. ఏడాదిన్నర గడుస్తున్న ఇంత వరకు సెల్ టవర్ ఏర్పాటు కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మయ్యపేట గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయటానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సెల్ టవర్ ఏర్పాటు చేయాలి

-పీట్ల ఎల్లయ్య, దమ్మయ్యపేట గ్రామస్థుడు



మా దమ్మయ్యపేట గ్రామంలో సుమారు 800వరకు ఓటర్లు ఉన్నారు. గ్రామస్తులు సెల్ ఫోన్లు వాడుకుంటారు. సెల్ సిగ్నల్ సరిగా రాక పోవటంతో తాము ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. నాయకులు, అదికారులు మా గ్రామస్తులకు సెల్ సిగ్నల్ వచ్చె విదంగా టవర్ ఏర్పాటు చేయాలి.

సమస్య పరిష్కరించాలి

-కోలకాని సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు



దమ్మయ్యపేట గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరుతూ పలుమార్లు సంబందిత అధికారులకు, నాయకులకు వినతి పత్రాలను అందించాం. దమ్మయ్యపేట గ్రామస్తులకు సెల్ సిగ్నల్ వచ్చే విదంగా టవర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారే తప్ప నెరవేర్చలేదు. ఇప్పటికైనా గ్రామంలో టవర్‌లను సంబందిత అధికారులు ఏర్పాటు చేయాలి.

ఘనంగా జంధ్యాల పౌర్ణమి

జగిత్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బ్రాహ్మణ వీదిలో గల శ్రీరామ మందిరంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉపాకర్మ ఘనంగా జరిపారు. కార్యక్రమంలో భాగంగా పంచ గవ్యము స్వీకరించారు. కాండ రుషుల హోమం, రుషితర్పణము తదితర వైదిక క్రతువులు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ, ఆశీర్వాదం జరిపారు. పురోహితులు అన్నారంభట్ల సాంబయ్య శర్మ, తెగుళ్ల సూర్యనారాయణ శర్మ, విష్ణు శర్మ పాల్గొన్నారు.

● **కోరుట్ల:** పట్టణంలోని కోటి నవదుర్గ దేవాలయంలో పద్మశాలి సంఘ అధ్వర్యంలో శనివారం జంధ్యాల పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మార్కండేయ భవనంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన వేదపండితులు యజ్ఞపవిత దారణను నిర్వహించారు. ఈ సందర్బంగా దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన వేద పండితులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, సంతోష్ శర్మ, షాకేత్ శర్మ ఆధ్వర్యంలో యజ్ఞోపవిత్తం కార్యక్రమాన్ని నిర్వహించంగా సంఘ సభ్యులు జంధ్యాలను ఆలకరించుకోని వేడుకలను నిర్వహిం చారు. శివమార్కండేయ ఉత్సవ మూర్తులకు అర్చన అభిషే కం చేశారు. ఉత్సవ మూర్తులతో శోభ యాత్ర నిర్వ హించా రు. శోభయాత్ర పట్టణంలోని గాంధీ రోడ్డు నండి నందీ చౌరస్తా మీదిగా మార్కండేయ భవనం వరకు సాగింది.

● **పెగడపల్లి:** పెగడపల్లి మండలంలో శనివారం నూలు పౌర్ణమి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయం నుంచి అందంగా అలంకరించిన ట్రాక్టర్‌పై మగ్గం నేస్తూ మహిళామూర్తులు కోలాటాల మధ్యన గ్రామంలోని పురవీదుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, పద్మశాలి సంఘం నాయకులు గాజుల నర్సయ్య, సిరిపురం మల్లేశం, బోగ భూమయ్య, కటుకం నారాయణ, కటుకం రమేష్, నర్సయ్య, బోగ శంకరయ్య, గంగాధర్ పాల్గొన్నారు.




కోరుట్లలో మంగళ హారతులతో శోభాయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు, పెగడపల్లిలో నూలు పౌర్ణమి వేడుకలలో పద్మశాలీల కోలాటం



జగిత్యాలలో ఉపాకర్మ పూజలు చేస్తున్న పురోహితులు

● **గొల్లపల్లి:** గరు-శిష్యుల అనుబంధానికి ప్రతీగా నూలు పౌర్ణమి నిలుస్తుందని, గురువు-శిష్యుడికి ఉపదేశం ఇచ్చి అతని ఆధ్యాత్మికత ప్రగతికి బాటలు వేస్తాడని అందుకే నూలు పౌర్ణమి పండగకి ఒక విశిష్టత ఏర్పడిందని పద్మశాలీ సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు చౌట్‌పెల్లి తిరుపతి పేర్కొ న్నారు. శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో పద్మశాలీ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూలు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకుని రాఖీ పౌర్ణమిని పద్మశాలీలు నూలు పౌర్ణమిగా జరుపుకోవడం ఆనావా యితీగా వస్తున్న ఆచారం అందులో భాగంగా పద్మశాలీల ఆరాధ్యదైవ మైన మార్కండేయ స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించగా, పద్మశాలీలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రీ మంత్రో పదేశం చేస్తూ సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యం) ధరించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు చౌట్‌పెల్లి తిరుపతి, ప్రధా న కార్యదర్శి అందే లక్ష్మణ్, కోశాధికారి అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, నాయకులు పాల్గొన్నారు.

అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సు

భగత్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ బస్టాండ్ నుంచి ఈ నెల 14న అరుణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడిపిస్తున్నట్లు కరీంనగర్-1 డిపో మేనేజర్ విజయమాధురి ఒక ప్రకటనలో తెలిపారు. 14న గురువారం కరీంనగర్ బస్‌స్టాండ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరి 15న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం అదే రోజు రాత్రి అరుణాచలానికి చేరుకుంటుందన్నారు.

గిరి ప్రదక్షిణం దర్శనం అనంతరం అరుణాచలం నుంచి 16న శనివారం మధ్యాహ్నం బయలుదేరి మరుసటి రోజు జోగులాంబ దర్శనం తర్వాత 17న సాయంత్రం కరీంనగర్ చేరుకుంటుందన్నారు. ఈ బస్సులో పెద్దలకు 4,700, పిల్లలకు 3,540 చార్జీలు ఉంటాయన్నారు. వివరాలకు 9959225920, 8074690491, 7382849352 నంబర్లలో సంప్రదించాలని కరీంనగర్-1 డిపో మేనేజర్ సూచించారు.

ముమ్మరంగా తక్కళ్లపల్లి-సిరికొండ వంతెన పనులు



కొనసాగుతున్న వంతెన పనులు

కథలాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్ళుగా నిలిచిపోయిన తక్కళ్ళపల్లి-సిరికొండ వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు మళ్లీ మొదలయ్యాయి. 2016లో మొదలైన వంతెన నిర్మాణ పనులు తనకు బిల్లులు రావడం లేదని కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపి వేశాడు. దానికి తోడు భూములు కోల్పోతున్న రైతులకు బీఆర్ఎస్ హయాంలో పరిహారం చెల్లించక పోవడం కూడా పనులకు ఆటంకం కలిగింది. పలువురు రైతులు కోర్టుకు వెళ్లడం, కాంట్రాక్టర్‌కు బిల్లుల సమస్య వల్ల గడిచిన ఐదేళ్ళ నుంచి పనులకు గ్రహణం పట్టింది. వంతెనకు కొన్ని స్లాబులు వేసి వదిలేయగా రెండు వైపుల రోడ్డు నిర్మాణం కూడా చేయలేదు. ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.6 కోట్లతో ఈ పనులు చేపడుతుండగా పనులు సక్రమంగా సాగకపోవడంతో ఏటా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు భూములు కోల్పోయిన రైతులకు రూ.80 లక్షలు రెవెన్యూ అధికారులు చెల్లించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవ డంతో ప్రజల ఇబ్బందులు యధాతథంగానే మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రస్తుత ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌కు సిరికొండ, తక్కళ్ళపల్లికి చెందిన ప్రజాప్రతినిధులు తరచూ పనులు కొనసాగేలా చూడాలని విన్నవించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రా క్టర్‌తో మాట్లాడి పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో ముమ్మరంగా కొనసాగు తున్నాయి.

● ఎమ్మెల్యే కృషితో పనులకు మోక్షం

-అల్లకొండ విజయ్, ఏఎంసీ డైరెక్టర్

గడిచిన పది సంవత్సరాల నుంచి వంతెన పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గత ప్రభుత్వ పాలనలో ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణణాతీతం. విప్ ఆది శ్రీనివాస్ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.